క్రమశిక్షణతో చదువుకుంటే..ఉజ్వల భవిష్యత్

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి18 : క్రమశిక్షణతో చదువుకున్నపుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని దేవునితోట ప్రాంగణంలో ముషీరాబాద్‌లోని రేడియంట్ హైస్కూల్ 60వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ప్రత్యేక గుర్తింపు రావాలంటే విద్యార్థులు చిన్ననాటి నుంచే బాగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి ఉట్టిపడే విధంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, రేడియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అన్వరుల్లా ఉస్సేనీ, ప్రిన్సిపాల్ సయ్యద్ అహ్మద్ భక్తీయార్, ఉపాధ్యాయులు మంజుశ్రీ, ఆస్రా ఫాతిమా, అనీసా పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సమగ్ర కులగణన చట్టాన్ని తీసుకురావాలి

కాచిగూడ, ఫిబ్రవరి 18 : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తెలిపారు. ఆదివారం కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తీర్మానం అస్పష్టంగా ఉందని, దీనికి జ్యూడిషియల్ కమిషన్, ప్రత్యేకమైన బిల్లు ప్రవేశపెడితే ఉపయోగంగా ఉండేదన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో రెండు మాత్రమే బీసీల చేతుల్లో ఉన్నాయన్నారు. బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. బీసీ సంక్షే మ పథకాలకు కావాల్సిన రూ.20 వేల కోట్లకు గాను 8000 కోట్లను మాత్రమే కేటాయించడం ఏ మేరకు సబబు అని ప్రశ్నించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, మీడియా కో- ఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు పండరినాథ్ పాల్గొన్నారు.

శివాలయం ప్రారంభోత్సవ పూజలు

కార్వాన్‌లోని ఉప్పర్ బస్తీలోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగం ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు – కార్వాన్, ఫిబ్రవరి 18

డీఈవో యూనిట్ ఎన్నికలు ఏకగీవ్రం

నియామక పత్రాలను అందజేస్తున్న వర్కల సత్యనారాయణ, కార్యదర్శి ఆర్య సతీశ్‌రాజ్

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 18 : తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డీఈవో యూనిట్ ఎన్నికలు ఏకగీవ్రంగా జరిగాయి. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వర్కల సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారిగా ఆర్య సతీశ్‌రాజ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యుల వివరాలను వెల్లడించారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డీఈవో యూనిట్ అధ్యక్షుడిగా కె.దయాకర్, ఉపాధ్యక్షులుగా మహేందర్, కార్యదర్శిగా అబ్దుల్ మన్నన్, సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్ ఎన్నికైనట్లు వివరించారు. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్ వ్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆదేశాల మేరకు ఎన్నికలను నిర్వహించామన్నారు. నూతనంగా ఎన్నికైన యూనిట్ మూడేండ్ల పాటు కొనసాగుతుందన్నారు. డీఈవో యూనిట్ నూతన కార్యవర్గాన్ని హైదరాబాద్ జిల్లా డీఈవో ఆర్.రోహిణి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

లక్ష్యం వైపు ముందుకు సాగాలి

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విద్యార్థులకు సూచించారు. బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ' కళలు.. సంస్కృతి ' పై వ్యాసరచన, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఆదివారం అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం విచ్చేసి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బంధన్ అకాడమీ వ్యవస్థాపకురాలు వనిత పాల్గొన్నారు.

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభలో పాల్గొన్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 18 : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జి.నిర్మల ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీ ఆవిష్కరణ సభ ఆదివారం జరిగింది. ఆరేండ్లుగా అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా సేవలందించిన చిల్లగాని సంపత్‌కుమార్ స్వామి, కోశాధికారి గడ్డం బాలస్వామిని ఉద్యోగులు సన్మానించారు. సంఘం నూతన అధ్యక్షురాలిగా జి.నిర్మల, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.కె. రాజు ఎన్నికైనారు. కార్యక్రమంలో హెచ్ అండ్ టీ ఫోరం అధ్యక్షుడు తత్వానంద చారి, రాథోడ్ సుజాత, హతీరాం నాయక్, ఎం. రామచంద్రం పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కంటి పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ పార్కులో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నల్లకుంట ఓయూ రోడ్డులోని మీనాక్షి కంటి దవాఖాన సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి ప్రారంభించారు. డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ పడాల వెంకట్రావు, సిలివేరు యాదగిరి పాల్గొన్నారు.

మానవ హక్కుల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా రామకృష్ణ

ప్రపంచ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా దండుగుల రామకృష్ణ నియమితులయ్యారు. ఆదివారం సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు నవోదయ సిద్దు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ధర్నాచౌక్‌లో ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నవోదయ సిద్దుకు కృతజ్ఞతలు తెలిపారు. – కవాడిగూడ, ఫిబ్రవరి 18

మాంసాహారం వద్దు..శాఖాహారమే ముద్దు

పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ అధ్వర్యంలో మాంసాహారం వద్దు – శాఖాహారం ముద్దు అంటూ ఆదివారం గుడిమల్కాపూర్, కార్వాన్, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్ తదితర బస్తీల్లో 200 మందితో మానవ జీవితం, ఆరోగ్యానికి శాఖాహారమే మేలు చేస్తుందని తెలుపుతూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అన్ని ప్రాణులపై దయతో ఉండాలని జీవహింస మంచిది కాదన్నారు. – కార్వాన్, ఫిబ్రవరి18

కాచిగూడ లింగంపల్లి, బర్కత్‌పురాలో గల త్వైకాండో అకాడమీలో శిక్షణ పొందిన 30 మంది బాలబాలికలకు బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్ కలర్ బెల్టులు, సర్టిఫికెట్లను ఆదివారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోచ్ విశ్వనాథ్, డీఎన్ నర్సింగ్‌రావు, పి.వేణుగోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, ఫిబ్రవరి 18

బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జున నగర్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ ఆదివారం సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బ్యాంకు, ఉజ్వల గ్యాస్, ఆరోగ్యశాఖ అధికారులు, ఆధార్ కార్డుకు సంబంధించిన శాఖ వారు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. – అంబర్‌పేట, ఫిబ్రవరి 18

20న సిరిపురం యాదయ్య వర్ధంతి



అంబర్‌పేట, ఫిబ్రవరి 18: తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న సిరిపురం యాదయ్య వర్ధంతిని ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు సిరిపురం యాదయ్య స్మారక సమితి కన్వీనర్ ప్రొ.డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేటు వద్ద ఉదయం 10:30 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి త్యాగధనుడికి నివాళులర్పించాలని కోరారు. తెలంగాణలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో స్మారక సభలు నిర్వహించాలని విన్నవించారు.

శుభాకాంక్షలు

కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా ప్రకటించిన సందర్భంగా ఆదివారం కవాడిగూడ సీనియర్ నాయకుడు రమణమూర్తి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. – కవాడిగూడ, ఫిబ్రవరి18

రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను ఆదివారం 'స్వామి వివేకానంద సొసైటీ ఫర్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొడిమల మహేందర్‌కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 18

కులగణనతో.. బీసీలకు న్యాయం

జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వి. హనుమంతరావు

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : కులగణనతో బీసీలకు న్యాయం జరుగుతుందని మాజీ రాజ్యసభసభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. కులగణన చేపట్టేందుకు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తీర్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. 1831లో కులగణన చేపట్టిన తర్వాత మళ్లీ చేపట్టలేదని, దీంతో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు న్యాయం జరుగడం లేదని వాపోయారు. కులగణన చేపట్టేందుకు తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, గరిగంటి రమేశ్, పులి జగన్, దిడ్డి రాంబాబు, పి.నారాయణస్వామి, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. పాఠశాల వార్షికోత్సవం

వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, రూపారెడ్డి

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : బాగ్‌అంబర్‌పేట మల్లికార్జున నగర్‌లోని రోజ్‌బడ్స్ ఉన్నత పాఠశాల 36వ వార్షికోత్సవం ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సబితా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివ జాగరణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

పోస్టర్‌ను ఆవిష్కరించిన సదానందం గుప్తా, ఎస్సైలు సుబ్రహ్మణ్యం, సాయికృష్ణ

అబిడ్స్, ఫిబ్రవరి 18 : శ్రీ మహా శివరాత్రి జాగరణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ శివ మహాజాగరణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా పేర్కొన్నారు. ఆదివారం సత్తెన్నగల్లిలోని శ్రీ శంకర్‌జీ హనుమాన్‌జీ ఆలయ ఆవరణలో మంగళ్‌హాట్ ఎస్సైలు కె.సుబ్రహ్మణ్యం, ఎం.సాయికృష్ణలతో కలిసి ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.రాజన్‌కుమార్, కోశాధికారి డి.రాజేందర్‌సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరి పి.రంజిత్ కుమార్, అదనపు కోశాధికారి డి.లక్ష్మీనారాయణ వర్మ, డి.శైలేందర్ సింగ్, సీహెచ్. ప్రదీప్‌కుమార్, జి.బాలరాజ్ గౌడ్, ఎస్.రామ్‌నాథ్, ఎం.పురుషోత్తం సింగ్, తోట శ్రవణ్‌కుమార్, జగన్ పాండు, టి.బాకేశ్ సింగ్, పి.సందీప్ గుప్తా, కె.నరేశ్ గుప్తా, బి.నితిన్‌రాజ్, సి.నవీన్, నర్సింగ్, జి.గోపాల్‌సింగ్, ఓం ఠాకూర్ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో నగర బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్‌కుమార్‌ను కలిసి పార్టీ కార్యక్రమాలపై చర్చించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ముల నరేందర్, మెహిదీపట్నం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మెట్టు నటరాజ్ – మెహిదీపట్నం, ఫిబ్రవరి 18

నేటి నుంచి కుస్తీ పోటీలు

కార్వాన్, ఫిబ్రవరి 18: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే శివాజీ కేసరి టైటిల్ 11వ కుస్తీ పోటీలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు గోవర్ధన్ పహిల్వాన్ తెలిపారు. 400 మందికి పైగా మల్లయోధులు తమ పేర్లను ఆదివారం స్టేడియం ప్రాంగణంలో నమోదు చేసుకున్నారు. రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో 19వ తేదీ నుండి 21 మంగళవారం రాత్రి వరకు నిర్వహించే పోటీల్లో టైటిల్ పోరు 21న రాత్రికి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జూనియర్ కేటగిరీలో 32 – 46 కేజీలు, సీనియర్ కేటగిరిలో 50 – 80 , సూపర్ వెయిట్ విభాగంలో 86 నుంచి ఆ పైన బరువున్న వారు పోటీ పడతారు. బాలికల కోసం 40-45 తో పాటు 50-55 కేజీల విభాగంలో పోటీ ఉంటుంది. బాల కేసరి టైటిల్ కోసం 50-55 కేజీల వారు అర్హులు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ టైటిల్ కోసం 75-100 కేజీల అర్హత.. కాగా మల్లయోధులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కుస్తీ పోటీల నిర్వాహకులు వినోద్, నితేష్, రాము, నాగేశ్, రోహిత్ పాల్గొన్నారు.

మరిచిపోలేని రోజు..

ఫిబ్రవరి18 మరిచిపోలేని రోజు అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టినరోజు ఢిల్లీలో తమను అరెస్ట్ చేసి పీఎస్‌లో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్, సబ్బండ వర్గాలు, న్యాయవాదులు ఐక్యంగా ఉండడం వల్లనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే రాష్ట్రం సుసంపన్నం అయ్యిందని ఆయన అన్నారు. –కవాడిగూడ, ఫిబ్రవరి18

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రామారావు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సిటీ డివిజన్ సమావేశం ఆదివారం అశోక్‌నగర్‌లో సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రదానకార్యదర్శి ఎండీ జలాలుద్దీన్, సిటీ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్, కార్యదర్శి కృష్ణభగవాన్, పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధు పాల్గొన్నారు.

శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ర్యాలీ నిర్వహిస్తున్న శివసేన తెలంగాణ ప్రధాన కార్యదర్శి సుదర్శన్

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 19న ఛత్రపతి శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, అలాగే సెలవు దినంగా ప్రకటించాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ అన్నారు. నారాయణగూడ స్కూల్ పిల్లలతో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అధికార ప్రతినిధి గౌట్ గణేశ్, పద్మ, నవీన్ పాల్గొన్నారు.

బాధితుడికి న్యాయం చేసేందుకు కృషి

కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న బాధితుడు రాజు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : హుస్సేన్ సాగర్ నాలా నిర్మాణంలో భాగంగా ఇల్లు కూలిపోయిన బాధితుడికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని అన్నారు. సబర్మతి నగర్‌కు చెందిన రాజు ఇల్లు నాలా నిర్మాణం వలన కూలిపోయింది. ఆదివారం కార్పొరేటర్ రాజు ఇంటి వద్ద పరిశీలించారు. బాధితుడు తమకు న్యాయం చేయాలని కార్పొరేటర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ఆకట్టుకున్న కూచిపూడి నాట్యప్రదర్శన

నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి18 : తెలంగాణ ప్రభుత్వం, భాషాసాంస్కృతిక శాఖ, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రామామృతం కూచిపూడి నృత్య ప్రదర్శన రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఆదివారం నాట్య గురువు ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలోని శిష్య బృందంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాట్యగురువు పద్మశ్రీ కళాకృష్ణ, నాట్యగురువు అనుపమ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి నాట్య ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో నాట్యగురువులు, కళాప్రియులు, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రినాథ్‌రావుకు సన్మానం

త్రినాథ్‌రావును సన్మానిస్తున్న వంశీరామరాజు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : అంతర్జాతీయ గానకళారత్న చింతలపూడి త్రినాథ్‌రావుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం త్యాగరాయగానసభలో సన్మానించారు. మల్లెల కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు మల్లెల వసుంధర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అతిథులుగా వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ డాక్టర్ వంశీరామరాజు, వి.రవిబాబు, మోటివేషన్ స్పీకర్ తనికెళ్ల రామకృష్ణ, శ్రీరామసాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు.

సన్మానం

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యను ఆదివారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చార్మినార్ కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. – అబిడ్స్, ఫిబ్రవరి 18